క్లుప్తంగా

పాఠశాలల పరిశీలన



బర్లి పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీనివాసరావు

బలిజిపేట: మండలంలోని బర్లి యూపీ పాఠశాల, అరసాడ హరిజన కాలనీ పాఠశాల, పదమాయవలస ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా పర్యవేక్షించారు. అందులో భాగంగా బర్లి యూపీ పాఠశాల, పదమాయవలస ప్రాథమిక పాఠశాలల్లో రికార్డులు, పాఠశాల పరిసరాలు పరిశీలించారు. అరసాడ హరిజన కాలనీలో ఉండే ప్రాథమిక పాఠశాలలో నాడు–నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీల్లో ఏరువాక శిక్షణ కార్యక్రమాలు



అవగాహన కల్పిస్తున్న ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ లక్ష్మణ

మక్కువ: మండలంలోని ప్రతి పంచాయతీలోనూ ఏరువాక సేవల శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కె.లక్ష్మణ తెలిపారు. మండల కేంద్రంలో పంచాయతీ సర్పంచ్‌లతో ఏఓ బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీకి చేరువగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వేతనదారులకు కనీస వేతనం అందాలి

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్

పార్వతీపురం: ఉపాధి హామీ పనులకు వచ్చే వేతనదారులకు కనీస వేతనం అందాలని పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ అన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో ఉపాధి హామీ ఏపీడీలు, ఇతర సిబ్బందితో గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో పాల్గొంటున్న వేతనదారుల వివరాల నివేదిక సమర్పించాలని సూచించారు. కనీస వేతనం ప్రతి ఒక్కరికీ అందాలని, దానిని సాధించేందుకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పనులు జరిగిన వెంటనే బిల్లులు అప్‌లోడ్ చేయాలని తద్వారా సకాలంలో వేతనాల చెల్లింపునకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఆధార్ అనుసంధానం జరగాలని సూచించారు.

వేసవి తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి

వేసవి తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉపాధి హామీ సిబ్బందిని ప్రాజెక్టు అధికారి ఆదేశించారు. నిర్దేశిత సమయంలో మాత్రమే పనులు చేయాలని అందుకు వేతనదారులకు అవగాహన కల్పించాలని చెప్పారు. సమావేశంలో ఏపీడీ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

సాలూరు: అగ్నిమాపక వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ నేపథ్యంలో స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిమాపక అధికారి పైడిరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎటువంటి నివారణ చర్యలు చేపట్టాలో వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు సిబ్బంది అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

గరుగుబిల్లి: కార్యాలయానికి వ్యక్తిగత పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎల్.గోపాలరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో చలివేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే గ్రామ సచివాలయాల పరిధిలో చలవేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వేసవి ఎండలు కారణంగా ఏ ఒక్కరూ అవస్థలు పడకుండా ఉండేలా చలివేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది అర్జున్‌రావు, నాయుకులు జి.శ్రీనివాసరావు, బి. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా రంజక పాలనకు మద్దతు ఇవ్వండి



పార్వతీపురం టౌన్: కార్యక్రమంలో పాల్గొన్న టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్

బలిజిపేట: ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా రంజక పాలన సాగిస్తున్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతు పలకాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఈ మేరకు మండలంలోని వివిధ గ్రామాలలో జగనన్నే మా భవిషత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అందులో భాగంగా తుమరాడలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కన్వీనర్లు, గృహసారథుల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ కె.లక్ష్మణరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలన ప్రజా రంజకంగా సాగుతోందని, ఆయన పాలనకు మనం మద్దతు పలకాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలను, ప్రస్తుత ప్రభుత్వంలో అందుకున్న సంక్షేమ పథకాలను వారికి వివరించి మీకు న్యాయం జరిగిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజా మద్దతు కోరుతూ స్టిక్కర్లు ఇంటింటికి అంటించారు. జగన్‌మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా గెలిపించి మరిన్నిసంక్షేమ ఫలాలు పొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్తు'

సీతానగరం: మండలంలోని గ్రామాల్లో ఈనెల 7వ తేదీ నుంచి ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో జరుగుతున్న 'జగనన్నే మా భవిష్యత్తు' మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. ఈ మేరకు గురువారం వివిధగ్రామాల్లో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో పండగ వాతావరణంలో జగన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా బగ్గందొవలస, మండల కేంద్రంలోని సుంకరివీధి, హడ్కో కాలనీ, సుమిత్రాపురం, పణుకుపేటలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్తున్న సమయంలో ప్రజలు ఆదవిస్తూ జగనన్న ప్రభుత్వం పట్ల సంతృత్తి వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు ఆర్వీ కిశోర్, కె సూర్యనారాయణ, బి. ఉమామహేశ్వరరావు, కె రామారావు పాల్గొన్నారు.



బలిజిపేట: తుమరాడలో ఇంటింటికీ తిరుగుతున్న కన్వీనర్లు, గృహసారథులు



సీతానగరం: హడ్కో కాలనీలో ఇంటింటికీ వెళ్తున్న సచివాలయ కన్వీనరు ఆర్వీ కిశోర్



సీతానగరం: బగ్గందొరవలసలో పీపుల్స్ సర్వేలో పాల్గొన్న కె.సూర్యనారాయణ

టిడ్కో చైర్మన్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు

పార్వతీపురంటౌన్: ఏపీ టిడ్కోచైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ మండలంలోని డీకే పట్నం, బుదురువాడ, అడారు పంచాయతీలలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న కృషిని అందరికీ తెలియజేసి రాబోయే రోజుల్లో కూడా ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ఉండాలనే ఆకాంక్షతో పెద్ద ఎత్తున ప్రజలు 8296082960 మొబైల్ నంబర్‌కు మిస్ట్ కాల్ ఇస్తున్నారన్నారు. దీనిని చూసి కొంత మంది ప్రతిపక్ష నేతలు ఓర్వలేకపోతున్నారని ప్రజలకు వివరించారు. ప్రతిపక్షాలు సాగిస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, యువజన నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే భవిష్యత్...

- డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

మక్కువ: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డితోనే మనందరి భవిష్యత్ బాగుంటుందని గిరిజన శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలోని మేళాపువలస, శంబర గ్రామాలలో జెడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్.. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రాజన్నదొర, తదితరులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ హయాంలోనే జరిగిన మేలును వివరించారు. అలాగే ఇళ్ల యజమానుల అనుమతితో జగనన్న స్టిక్కర్లను గోడలపై అతికించారు. అలాగే ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో పలువురు మహిళలు మాట్లాడుతూ, నాలుగేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి మా జీవితాలు నిలబెట్టిన జగనన్నను మరోసారి గెలిపించుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయుకులు పూడి దాలినాయుడు, కోట్ల నారాయణరావు, అల్లు వెంకటరమణ, పూడి లక్ష్మణరావు, తేలు శ్రీరాములు నాయుడు, జగన్నాధం, భాస్కరరావు, దండి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



మక్కువ: శంబరలో లబ్ధిదారులకు బుక్‌లెట్లు అందిస్తున్న మంత్రి రాజన్నదొర, తదితరులు

అడ్మిషన్స్ డ్రైవ్

బలిజిపేట: 'ప్రైవేట్ కళాశాల వద్దు––ప్రభుత్వ కళాశాలే ముద్దు' అనే నినాదంతో బలిజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపక బృందం గురువారం అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. అందులో భాగంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలకు గతంలో వెళ్లి పదవ తరగతి విద్యార్థులకు తెలియపరిచారు. ప్రస్తుతం గ్రామాల్లో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను నేరుగా కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని, కళాశాలలో ఉండే మౌలిక సదుపాయాల కల్పనపై వారికి వివరించారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీలతో పాటు వొకేషన్ కోర్సులు ఉన్నాయని వాటిలో ఉచితంగా జాయిన్ అవ్వాలని తెలిపారు. ఉచిత పుస్తకాల సరఫరా, అమ్మ ఒడి పథకం వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



బలిజిపేటలో విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపకులు

జిల్లా ఆస్పత్రి తనిఖీ

పార్వతీపురంటౌన్: పార్వతీపురం జిల్లా ఆస్పత్రిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాధారణ వార్డు, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, డ్రగ్స్ రూం, డే కేర్ సెంటర్, బర్త్ వెయిటింగ్ హాల్, ఎస్ఎన్‌సీయు యూనిట్లను పరిశీలించారు. వైద్యులు, వైద్య పరీక్షలకు, వైద్య సేవలకు వచ్చిన వ్యక్తులతో మాట్లాడారు. ఆస్పత్రిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడుతూ ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చే వారి పట్ల ప్రేమతో వ్యవహరించి వైద్యం అందించాలన్నారు. ఆస్పత్రికి నమ్మకంతో వస్తారని వారికి సంతృప్తికర సేవలు అందించాలని కోరారు. ప్రేమ, ఆప్యాయతలతో పలకరిస్తే వైద్యుల పట్ల నమ్మకం పెరిగి వారి బాధకు అక్కడే ఉపశమనం లభిస్తుందన్నారు. ఆస్పత్రిపై ఇప్పటికే ఒక నమ్మకం ఉందని దానిని మరింత పెంచాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డా బి.వాగ్దేవి పాల్గొన్నారు.



వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదు..



హౌసింగ్‌పై సమీక్ష నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

- ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

సాలూరు: విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. గురువారం తన స్వగృహంలో హౌసింగ్, ట్రాన్స్‌కో, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు గుమడాం లే అవుట్ వద్ద ఇళ్ల నిర్మాణానికి తాము సిద్ధంగా ఉన్నామని, నీరు ఇవ్వకపోవడం వల్లే పనులు చేపట్టలేకపోతున్నామని పలువురు మహిళలు వచ్చి మంత్రికి తెలియజేశారు. దీంతో ఆయా శాఖాధికారులతో మంత్రి సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ ఎ.డి సోమేశ్వరరావు మాట్లాడుతూ, లే అవుట్ వద్ద 14 బోర్లు ఉన్నాయని ట్రాన్స్‌ఫార్మర్ పాడవ్వడంతో ఇటీవల పూర్తిస్థాయిలో నీరు అందించలేకపోయామని తెలిపారు.

దీనిపై ట్రాన్స్‌కో ఎ.డి శంకరరావు మాట్లాడుతూ, ఇప్పటికే మరమ్మతులు ప్రారంభించామని, శుక్రవారం సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని చెప్పారు. అనంతరం రాజన్నదొర మాట్లాడుతూ, ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడిపల్లిలో త్వరలో గ్రామదేవతల పండుగ జరగనున్న నేపథ్యంలో విద్యుత్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

తాగునీటిఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్

సీతానగరం: మండలంలో ప్రజావసరాలకు అనుగుణంగా తాగునీరు సరఫరాకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ కోరారు. ఈ మేరకు గురువారం మండలపరిషత్ కార్యాలయంలో ఈఓపీఆర్డీ కె.కుమార వర్మ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యదర్శులు వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు, వర్షాకాలం రాకముందే కాలువల్లో పూడికలు తీయించి పారిశుద్ధ్య పనులు చేయించాలని సూచించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఆన్‌లైన్ యాప్ సక్రమంగా నిర్వహించాలని, క్లాప్‌మిత్రల జీతాలు చెల్లించేలా చూడాలని, వసూలు కాని ఇళ్ల పన్నులు వసూలు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వేతనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి

సీతానగరం: మండలంలో ఉపాధి పనుల్లో పాల్గొనే వేతన దారులు ఎండల తీవ్రత కారణంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ఎంఎల్ఎస్ ప్రసాద్ సూచించారు. ఈ మేరకు గురువారం ఆయన గుచ్చిమి గ్రామంలోని పెద్దింటి వాని చెరువులో ఉపాధి పనులు చేస్తున్న వేతన దారుల మస్తరును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా పని చేసిన చోట చల్లని మంచినీరు ఉంచుకోవాలని, వేతనదారులు తెచ్చుకున్న నీరు చెట్టు నీడలో ఉంచి దాహం వేసినప్పుడు చల్లని నీరు తాగాలన్నారు. ఎండకు గురికాకుండా ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పూటల్లో పనులు చేయాలని, సమయ పాలన పాటించాలని కోరారు. టెక్నికల్ సహాయకులు ఇచ్చిన కొలతల ప్రకారం పనులుచేసి వేతనదారులందరూ పనుల్లో పాల్గొవాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ కె.కుమార వర్మ, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.



వేతనదారులనుద్దేశించి మాట్లాడుతున్న ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్

లక్ష్మీనృసింహస్వామికి ప్రత్యేక అలంకరణ

సీతానగరం: మండల కేంద్రంలోని సువర్ణముఖి నదీ తీరాన వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన లక్ష్మీనృసింహస్వామి ప్రత్యేక అలంకరణలో గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. లక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకున్న భక్తుల కోర్కెలు తీరుతాయని, మొక్షం లభిస్తుందన్న నమ్మకంతో దూరప్రాంతాల నుంచి భక్తులు హాజరై పూజల్లో పాల్గొంటారు. ఈ మేరకు ఆలయ అర్చకుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు వేకువ జామునుంచే స్వామివారికి ప్రత్యేక అలంకరణ గావించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్న భక్తులకు మనస్సులో కోర్కెలు తీరుతున్నాయన్న నమ్మకంతో దూరప్రాంతాలనుంచి ప్రతిగురువారం నాలుగు మండలాలకు చెందిన పలుగ్రామాల నుంచి వందలాది మంది భక్తులు వస్తున్నారన్నారు. ఉదయం 5 గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటలవరకూ పూజలు, అభిషేకాలు చేయనున్నట్లు తెలియజేశారు. దూర ప్రాంతాలనుంచి వచ్చే భక్తులందరికీ ఆలయ అర్చకుడు శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో తీర్థప్రసాదాలు వితరణ చేశారు.



ప్రత్యేక అలంకణలో భక్తులకు దర్శనమిచ్చిన లక్ష్మీనృసింహస్వామి

వేతనదారులకు 200 రోజుల పని కల్పించాలి



బలిజిపేట ఎంపీడీఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉపాధి వేతనదారులు

బలిజిపేట: ఉపాధి పనులు ఒంటిపూటే నిర్వహించాలని డిమాండ్‌చేస్తూ మండలంలోని ఉపాధివేతన దారులు ఎంపీడీఓ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున రెండు పూటలా పని పెట్టడంతో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఒంటిపూట పనులు పెట్టాలని, కొత్తగా ఎస్ఎంఎంఎస్ యాప్ తీసుకువచ్చి రెండు పూటలా ఫొటోలు తీయడం వల్ల ఉపాధి వేతనదారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో టెంట్లు, మజ్జిగ, మంచినీరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 200రోజులు ఉపాధి పని కల్పించి రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని కోరారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీఓ భానుమూర్తికి అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు మన్మథరావు, అసురయ్య, రాము, లక్ష్మణ, సీతమ్మ, బి.భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో రోగులకు మంచిఫలితాలు

సీతానగరం: ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా రోగులకు మంచి ఆరోగ్య ఫలితాలు వస్తున్నాయని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు ఎన్.రామకృష్ణ అన్నారు. గురువారం బళ్లకృష్ణాపురంలో సర్పంచ్ ఎస్ శుశీల ఆధ్వర్యంలో డాక్టర్ శిరీష సిబ్బంది సహకారంతో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో ఉచితవైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు 104 సంచారవైద్య కేంద్రం రాక ముందు ఎటువంటి ఆరోగ్య పరమైన సమస్య వచ్చినా ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వందలాది రూపాయలు వైద్య పరీక్షలకు ఖర్చు చేసుకుని రావాల్సి వచ్చేదన్నారు. ఈ నేపథ్యంలో జగనన్న ప్రభుత్వం 104 సంచారవైద్య కేంద్రాన్ని ఇళ్లకు పంపించి అన్నిరకాల పరీక్షలు చేయడం, రోగ నిర్ధారణ చేసి మందులు డాక్టర్ సూచనలమేరకు పంపిణీ చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోగులంతా గ్రామాలకు వస్తున్న వాహనంలోనే వైద్య సేవలు పొందాలని సూచించారు.



మాట్లాడుతున్న సీడీసీ చైర్మన్ ఎన్ రామకృష్ణ

నేడు ఇఫ్తార్ విందు

పార్వతీపురం టౌన్: రంజాన్ పర్వదినం సందర్భంగా ఇఫ్తార్ విందును శుక్రవారం ఏర్పాటు చేసినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.లావణ్య తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్వతీపురం పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర కల్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొంటారని ఆమె వివరించారు.

వెలుగు మహిళలు వ్యాపారవేత్తలు కావాలి

- మండల కేంద్రాల్లో మహిళామార్టులు ఏర్పాటు చేయాలి
- వెలుగు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్‌కుమార్

సీతానగరం:

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకుని మహిళాసంఘాల సభ్యులంతా వ్యాపార వేత్తలుగా మారి లక్షాధికారులు కావాలని జిల్లా వెలుగు పీడీ పెద్దింటి కిరణ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం మండల వెలుగు కార్యాలయంలో ఏపీఎం ఆర్ శ్రీరాములు అధ్యక్షతన మండల, గ్రామైక్యసంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడానికి 25ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన మహిళాసంఘాల సభ్యులంతా జీవనోపాధి స్థాయిని పెంచడానికి, మహిళల్లో పేదరిక నిర్మూలనకు ఏర్పాటుచేసిన పొదుపుసంఘాల సభ్యులు అన్నిరంగాల్లో అభి వృద్ధి చేసేలా మండల,గ్రామైక్య సంఘాల నాయకులు ఆలోచన చేయాలని సూచించారు. పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారంతా నేడు లక్షాధికారులు, వ్యాపారవేత్తలుగా తయారు కావాలని హితవు పలికారు.



మాట్లాడుతున్న జిల్లా వెలుగు పీడీ పెద్దింటి కిరణ్‌కుమార్

ప్రభుత్వ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాలతో పాటు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, సున్నా వడ్డీరుణాలు తదితర పథకాల పేరిట అధిక మొత్తంలో రుణాలు తీసుకుని నిర్ణీత సమయంలో వాయిదాల రుణాలు చెల్లించడం వంటి ఆలోచన, వ్యాపారం అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగా ప్రతి మండల కేంద్రంలో మహిళలు అంతా కలిసికట్టుగా తక్కువ ఖర్చుతో అధికరాబడి తెచ్చిపెట్టే మహిళామార్టుల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని కోరారు. పెద్ద పెద్ద సంస్థలు వ్యాపారం ద్వారా సాధించిన విజయాలను వివరించి, మహిళా సంఘాల సభ్యులంతా ఆదిశగా ఆలోచన చేయాలని కోరారు. మహిళలు వ్యాపార సామర్థ్యాన్ని పెంచాలని, వారి ఆలోచన సరళిని మార్చేందుకు కృషి చేయాలని సూచించారు. మండలంలో మహిళాసంఘాలు, పుస్తకాలు, స్త్రీనిధి నిర్వహణ, రికవరీ తదితర అంశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి

కార్యక్రమంలో ఏపీఎం రెడ్డి శ్రీరాములు మాట్లాడుతూ మండలంలో 41గ్రామైక్యసంఘాల పరిధిలోని 1720 వెలుగు సంఘాలలో దాదాపు 18 వేలమంది సభ్యులు ఉన్నారని తెలియజేశారు. మండలంలో వెలుగు ద్వారా చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. మహిళల అభ్యున్నతికి చేస్తున్న కృషిని వివరిస్తూ ప్రభుత్వ లక్ష్యాలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్త్రీనిధి ఏజీఎం హేమలత, ఐబి, చేయూత, హెచ్‌డీ సహాయ ప్రోగ్రాం అధికారులు జయమ్మ, సతీష్, త్రినాథమ్మ, స్త్రీనిధి జిల్లా మేనేజర్ చంద్రమహేష్, సహకార బ్యాంకు మేనేజర్, ఉద్యోగులు, వెలుగు సీసీలు కోటేశ్వరరావు, అప్పారావు, ఆనందరావు, మోహనరావు, సంఘాల సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.